క్లుప్తంగా

'లిబరేషన్ జనసభను విజయవంతం చేయాలి'

రఘునాథపల్లి: ఈనెల 6న వరంగల్‌లో జరిగే సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో జరిగే జనసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజులసాంబయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి జన సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరిస్తుందన్నారు. జనసభకు ప్రజలు, ప్రజాస్వామికవాదులు, విద్యార్థులు, రైతులు, మేదావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. జీడి సోమయ్య, కొనకటి కళింగరాజు, గాయాల బాబు పాల్గొన్నారు.

భూమిపూజ



బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ వాసి, మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి తన తండ్రి పాపిరెడ్డి జ్ఞాపకార్థం బస్టాండ్‌ను రూ.3 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. శనివారం గ్రామ చౌరస్తా వద్ద బస్టాండ్ నిర్మాణానికి మాజీ సర్పంచ్ మల్లవరం దివ్యతో కలిసి భూమి పూజ చేశారు. మల్లవరం పురుషోత్తంరెడ్డి, యాదండ్ల భాస్కర్‌గౌడ్, తిరుపతిగౌడ్, కందారపు రాజమౌళి, బాల్నె రమేష్, తుడుం రాజు, గాదపాక లింగం, తాళ్లపల్లి సిద్ధిరాజయ్య, మామిడాల పర్షయ్య, తుడుం మధు, బైరగోని బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

పాలకుర్తి టౌన్: రైతులను మోసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఈరవెన్ను, ఎల్లరాయిని తొర్రూరు సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తూ బస్తాకు కిలో ఎక్కువ ధాన్యం కాంటా వేయడంపై శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రెండు కాంటాలు ఉండడగా ఒక కాంటాలో ఒక కిలో తేడా ఉందని పరిశీలనలో తెలిందని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాస్‌కు సమాచారం ఇవ్వగా నష్టపోయిన రైతులకు తక్షణ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

అధికారుల గైర్హాజరుపై గ్రామస్తులు గరం గరం

నర్మెట: పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గండిరామారంలో శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు కొందరు అధికారుల గైర్హాజరుతో గ్రామస్తులు సభను బహిష్కరించారు. వైద్యాధికారి, ప్రత్యేక అధికారి, విద్యా వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు ఎందుకు హాజుకాలేదంటూ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ తోపాటు గ్రామస్తులు నిలదీశారు. ఇక ముందు ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామానుజాచార్యులు తెలిపారు. అన్ని శాఖల అధికారులు వచ్చాకే సభను నిర్వహించాలని ప్రజలు తెలుపడంతో అధికారులు వెనుదిరిగారు. ఎంపీడీఓ బి.అరవింద్ చౌదరి, డీటి కురికాల వేణు, లైన్ ఇన్స్‌పెక్టర్ స్వామి, జేఎల్ఎం భాస్కర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సుతాదేవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

'కడియంను విమర్శిస్తే ఊరుకోం'

జనగామ: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ సీనియర్ నేత కంచె రాములు అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కడియంపై చేసిన విమర్శలను ఖండిస్తున్నామన్నారు. జనగామ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత 16 సార్ల ఎమ్మెల్యే ఎన్నికలు జరుగగా, మూడు సార్లు వామపక్షాలు గెలిస్తే 10 సార్లు కాంగ్రెస్ జెండా ఎగురవేసిందన్నారు. ఉద్యమ నేపథ్యంలో బీఆర్ఎస్ మూడు సార్లు మాత్రమే గెలుపొందినట్లు చెప్పారు. శ్రీహరిపై విమర్శలు చేస్తున్న పల్లా వాటిని రుజువు చేస్తారా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యేను కలిసిన రైతులు



జఫర్‌గఢ్: వడ్డెగూడేనికి చెందిన రైతులు మాజీ సర్పంచ్ కుల్లా మోహన్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలో శనివారం కలిశారు. ఎన్నో ఏళ్లుగా తమ భూములకు పట్టాలు ఇవ్వడం లేదని బాధిత రైతులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే శ్రీహరి రైతుల సమక్షంలోనే ఆర్డీఓ వెంకన్నకు ఫోన్ చేసి రైతుల సమస్యను వివరించారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

సన్న ధాన్యం విక్రయానికి అనాసక్తి

- విక్రయించిన రైతులు 97 మందే..
- బియ్యం అమ్మకానికి మొగ్గు చూపుతున్న అన్నదాతలు
- రైస్‌మిల్లుల వద్ద క్యూలైన్‌లో సన్నధాన్యం
- క్వింటాకు రూ.5,500 నుంచి రూ.6వేలకు విక్రయం



మండల కేంద్రంలోని ఓ మినీ రైస్‌మిల్లు వద్ద బియ్యం పట్టించుకునేందుకు ట్రాక్టర్‌లతో ధాన్యంతో రైతులు



కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న దొడ్డు రకం ధాన్యం

లింగాలఘణపురం: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం అమ్ముకునేందుకు అన్నదాతలు ఆసక్తి చూపడంలేదు. ప్రభుత్వం ఇస్తున్న రూ.500 బోనస్ కోసం కూడా ఎదురు చూడకుండా బియ్యం పట్టించి విక్రయించేందుకే మొగ్గు చూపుతున్నారు. సన్న బియ్యం రకాలను బట్టి క్వింటాళ్లకు రూ.5,500 నుంచి రూ.6వేల వరకు అమ్ముతున్నారు. మండలంలో 15వేల ఎకరాల్లో వరిసాగు చేయగా అందులో 3వేల ఎకరాల్లో సన్నధాన్యం సాగు చేసినట్లు వ్యవసాయాధికారుల రికార్డులు తెలియజేస్తున్నాయి. సన్నధాన్యం పండించిన కేంద్రాల్లో విక్రయించిన రైతులు కేవలం ఇప్పటి వరకు 97 మంది మాత్రమే ఉన్నారు. సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కేంద్రం ఏర్పాటు చేసినప్పటికి రైతులు ఆసక్తి చూపడంలేదు. మండలంలో కొనుగోలు కేంద్రాలు దాదాపుగా మూతబడుతున్న నేపథ్యంలో మండలంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలు 11టిలో 74 మంది రైతులు 6450 బ స్తాలు, లింగాలఘణపురం పీఏసీఎస్ పరిధిలో రెండు కేంద్రాల్లో 15 మంది రైతులు 1752 బస్తాలు, కళ్లెం పీఏసీఎస్ పరిధిలో 3 కొనుగోలు కేంద్రాల్లో 8 మంది మంది రైతులు 886 బస్తాలు కాగా మొత్తంగా సన్నధాన్యం ఇప్పటి వరకు 9088 బస్తాలు (3,635 క్వింటాళ్ళు) మాత్రమే సన్నధాన్యం కొనుగోళ్లు జరిగాయి. దొడ్డు రకం 40,053 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేశారు. దొడ్డు రకంలో పోల్చితే కనీసం పది శాతం కూడా సన్నధాన్యం విక్రయించలేదు. రైతులంతా సన్నధాన్యాన్ని ఆరబోసి బియ్యం పట్టించుకుంటున్నారు. దీంతో రైస్‌మిల్లుల వద్ద సన్నధాన్యంతో నిండిన ట్రాక్టర్లు, టాటాఏస్ వాహనాలు క్యూలు కట్టి ఉన్నాయి. ధాన్యం పట్టించుకొనేందుకు రెండుమూడు రోజుల వరకైన రైతులు ఎదురు చూస్తున్నారే తప్ప కొనుగోలు కేంద్రాల్లో మాత్రం విక్రయించడంలేదు.

మిల్లుల వద్ద క్యూలో సన్న ధాన్యం

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మినీ రైస్ మిల్లుల వద్ద సన్న ధాన్యం తెస్తున్న రైతులు ఎక్కువగా ఉన్నారు. ఏ రైస్‌మిల్లు వద్ద చూసిన ట్రాక్టర్లు, టాటాఏస్‌లతో క్యూలైన్లు ఉన్నాయి. ధాన్యం పట్టించుకొనేందుకు రెండుమూడు రోజులు ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండల కేంద్రంలో రెండు, నవాబుపేట, వనపర్తి, జీడికల్, కళ్లెంలో ఒక్కొక్క మినీ రైస్ మిల్లు ఉండగా ఎక్కడ చూసిన సన్నధాన్యంతో ట్రాక్టర్లు కనిపిస్తున్నాయి.

ధాన్యం పట్టించి అమ్ముకుంటేనే మేలు



సన్నధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొనే కంటే ధాన్యం పట్టించి అమ్ముకుంటేనే మేలు.. క్వింటాళ్లకు ప్రస్తుతం రూ.5,500లు ధర ఉంది. రాబోయే రోజుల్లో రూ.6వేలు అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం ఇచ్చే రూ.500 బోనస్‌కు ఆశ పడకుండా పట్టించి బియ్యం అమ్ముకుంటున్నా.

\- కుంటి యాకయ్య, రైతు, లింగాలఘణపురం

నాణ్యమైన భోజనం అందించాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజం అందించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న సిబ్బందికి సూచించారు. మండలంలోని శివునిపల్లి శివారులో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను శనివారం ఆర్డీఓ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాల పరిసరాలు, హాస్టల్, భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎంతో, ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం రాజు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బచ్చన్నపేట: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జనగామ ఆర్డీఓ గోపీరామ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాన్న భోజనం, వంట సరుకులను, కోడిగుడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. తహసీల్దార్ ప్రకాష్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఎంఈఓ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: వంటశాలలో పరిశుభ్రతను పాటించాలని తహసీల్దార్ కలకుంట వెంకట రామానుజా చార్యులు అన్నారు. స్థానిక మోడల్ స్కూల్ హాస్టల్‌ను శనివారం ఆకస్మిక తనిఖీచేసిన ఆయన వంటకాలను, రికార్డులను, హాస్టల్ పరిసరాలను పరిశీలించి మెను ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట ఎంఈఓ ఐలయ్య, ఎమ్మార్ఐ సిగసారపు సాయిబాబ తదితరులు ఉన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

తరిగొప్పుల: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూపరాణి సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గిరిజన గురుకుల బాలికల పాఠశాలల..

పాలకుర్తి టౌన్: విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ పి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గూడూరు గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, స్టోర్ రూంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, ఆర్ఐ రాకేష్ పాల్గొన్నారు.

రైతు వేదికలో సీఎం ప్రసంగం వీక్షణ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు

జనగామ రూరల్/రఘునాథపల్లి: జనగామ మండలం గానుగుపహాడ్, రఘునాథపల్లి రైతు వేదికల్లో మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులతో కలిసి మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు పండుగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. నాల్గో విడతలో రుణమాఫీ కానున్న నేపథ్యంలో పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, జిల్లా వ్యవసాయ అధికాకారి రామారావు, ఏడీఏ బీన, ఏఓ కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ రైతులు పాల్గొన్నారు.

రైతు పండగ సభకు తరలిన అన్నదాతలు

జనగామ: ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో కాంగ్రెస్ తలపెట్టిన రైతు పండగ బహిరంగ సభకు జిల్లా నుంచి శనివారం రైతులు తరలివెళ్లారు. కలెక్టరేట్ ఆవరణ నుంచి రెండు ప్రత్యేక బస్సుల్లో 100 మంది రైతులు వెళ్లగా, జిల్లా వ్యవసాయాధికారి రామారావు జెండా ఊపి ప్రారంభించారు.

దుప్పట్ల పంపిణీ



రఘునాథపల్లి: రఘునాథపల్లి పంచాయతీ పారిశుద్ధ్యకార్మికులకు స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. రేవూరి రమణారెడ్డి సహకారం, క్లబ్ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ సౌజన్యంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో దుప్పట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోన్ చైర్మన్ కూరెళ్ల ఉపేందర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు అనిర్వచనీయమైనవన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అష్టోత్తర దీప పూజలో పాల్గొన్న భక్తులు

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామంలోని స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాస చివరి శనివారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది. మహిళలు ఆలయం ఎదుట ధ్వజ స్తంభం వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. ఈఓ చిందం వంశీ, ఆలయ ప్రధాన అర్చకులు ఓం నమశివాయ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర దీప పూజ

చిల్పూరు: చిల్పూరు గుట్టు బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకుని ఘనంగా అష్టోత్తర దీప పూజ నిర్వహించారు. పూజలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం

జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట/రఘునాథపల్లి: ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ వామపక్ష విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ జిల్లాలో విజయవంతమైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వ గురుకుల, సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్లు, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎండీ.యూనస్, ధర్మభిక్షం, దండుగుల మురళీకృష్ణ, లవకుమార్, కందుకూరు వంశీతేజ, రాంబాబు, సాయి, మహి, రాజు, రమేష్, అక్షిత్ పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి స్వరూప



మాట్లాడుతున్న డీపీఓ స్వరూప

నర్మెట: గ్రామపంచాయతీలు వంద శాతం పన్నులు వసూలు చేయడంతోపాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీపీఓ నాగపూరి స్వరూప అన్నారు. స్థానిక జీపీతోపాటు ఎంఆర్‌సీని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులపై దృష్టిసారించాలని, తాగు నీటి ట్యాంకుల్లో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని చెప్పారు. ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలని, వృత్తివ్యాపార లైసెన్స్‌లను క్రమబద్ధీకరించాలని అధికారులకు సూచించారు. డీపీఓ వెంట ఎంపీడీఓ బి.అరవింద్ చౌదరి, ఎంఈఓ ఐలయ్య, కార్యదర్శి కందకట్ల శ్రీధర్, బిల్ కలెక్టర్ చిర్ర వెంకట్ రెడ్డి ఉన్నారు.

ఉద్యోగ విరమణ తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, విరమణలు తప్పదని ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డీపీఎంఓగా విధులు నిర్వహిస్తున్న కందకట్ల మురహరి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. అనంతరం వైద్యులు, వైద్య సిబ్బంది మురహరి, సుకన్య దంపతులను ఘనంగా సన్మానించారు. వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు



ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లే కాలనీలో సాయంత్రం 6.30 దాటినా వెలగని వీధి దీపాలు

జనగామ: పట్టణం అంధకారంలో మగ్గిపోతోంది. అనేక చోట్ల వీధి దీపాలు వెలగక పోగా..మిగతా చోట్ల సెన్సార్ కష్టాలు తప్పడం లేదు. చలికాలం మొదలై తీవ్ర రూపం దాల్చుతున్న సమయంలో సాయంత్రం 5 గంటలకే చీకటి పడుతోంది. వీధి దీపాలు మాత్రం సాయంత్రం 6.30 గంటలు దాటినా వెలగడం లేదు. ఈ విషయమై ఆయా కాలనీల ప్రజలు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, వీధి దీపాలు సాయంత్రం 5.30 గంటల వరకే వెలిగించేందుకు సెన్సార్ టైమింగ్‌కు రివైజ్ చేయడం లేదు. దీంతో చిమ్మచీకటిలో ఇంటికి వెళ్లాలంటే ప్రజలు వణికిపోతున్నారు. పట్టణంలో చైన్ స్నాచర్లు పేట్రేగిపోతున్న సమయంలో వీధి దీపాల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు కడిగేస్తున్నారు. పురపాలిక పాలన ఉందా.. లేక అడవిలో బతుకుతున్నామా అంటూ పట్టణ ప్రజానీకం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



బచ్చన్నపేట: మాట్లాడుతున్న ఆర్డీఓ గోపీరామ్



తరిగొప్పుల: అవగాహన కల్పిస్తున్న ఆర్ఐ రవీందర్



కొడకండ్ల: మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రమోహన్

సాక్షి నెట్‌వర్క్: ప్రతీ ఒక్కరూ పౌర హక్కులపై అవగాహన కల్గి ఉండాలని, ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టపరంగా, రెవెన్యూపరంగా ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే అధికారయంత్రాంగం పనిచేస్తుందన్నారు.

'న్యాస్' టెస్ట్‌లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

- డీఈఓ రమేశ్



రికార్డులను పరిశీలిస్తున్న డీఈఓ రమేశ్

చిల్పూరు: న్యాస్ టెస్ట్‌ల కోసం విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డీఈఓ రమేశ్ అన్నారు. వెంకటాద్రిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఎంఈఓ దాసరి గోవర్ధన్‌తో కలిసి రికార్డులను పరిశీలించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో రోజుకు ఒకరు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్లయ్య, ఎంఆర్‌పీ గుగులోత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొడకండ్ల: మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గంటల ప్రాతిపదికన ఇంగ్లిష్ బోధించేందు కోసం అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్ఓ మమత ఒక ప్రకటనలో కోరారు. బీఏ ఇంగ్లిష్, బీఈడీలో ఇంగ్లిష్ మెథడ్ తప్పనిసరిగా అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు గౌరవ వేతనం రూ.18వేలకు బోధించేందుకు ఆసక్తి కలిగిన వారు సోమవారం ఉదయం 9 గంటలకు పాఠశాలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, ఎంపికైన అభ్యర్థి ఈ విద్యా సంవత్సరం వరకు మాత్రమే కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలిపారు. వివరాల కోసం 7702806756కు ఫోన్ చేయవచ్చని ఆమె తెలిపారు.

ఇంగ్లిష్ బోధనకు..

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఇంగ్లిష్ సబెక్టు బోధించేందుకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్. గీత కోరారు. శనివారం పాఠశాల ఆవరణలో ఆమె మాట్లాడుతూ ఇంగ్లిష్ బోధించడానికి ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ అర్హత కలిగి ఉండాలని, నెలకు జీతం రూ. 23వేలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు.

పీఈటీ పోస్టుకు..

నర్మెట: కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయంలో అవర్ బేసిస్ పీఈటీగా పనిచేయుటకు అర్హత కలిగిన వారినుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి బైరోజు రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తిగల మహిళా అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటల వరకు ఒరిజనల్ సర్టిఫికేట్లతో హాజరుకావాలని ఆమె తెలిపారు. వివరాలకు 9949412546 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

హిందీ, ఫిజిక్స్‌కు..

చిల్పూరు: మండలంలోని రాజవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కేజీబీవీలో హిందీ, ఫిజిక్స్ అవర్లీ బేసెస్‌గా బోధించేందుకు మహిళా అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలకు హాజరు కావాలని ఎస్ఓ ప్రశాంతి కోరారు. హిందీ బోధించేందుకు బీఏ హిందీ విత్ హెచ్‌పీటీ, ఫిజిక్స్‌కు ఎంఎస్‌ఈ ఫిజిక్స్ విత్ బీఈడీ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారు ఈ విద్యా సంవత్సరం వరకే కొనసాగుతారని తెలిపారు. పూర్తి వివరాలకు 9676771479లో సంప్రదించాలన్నారు.

ఫిజికల్ సైన్స్, జువాలజీకి..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురకుల పాఠశాలలో ఫిజికల్ సైన్స్,జువాలజీ బోధించేందుకు మహిళా ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 2న ఒరిజినల్ పీజీ,బీఈడీ సర్టిఫికెట్లతో ఉదయం 9గంటలకు పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. వివరాలకు 9701679310 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహంలో..

దేవరుప్పుల: దేవరుప్పుల కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహంలో తెలుగు, ఇంగ్లిష్, ఫిజిక్స్ సబ్జెక్ట్‌లలో బోధించుటకు ఆసక్తికలిగినవారు కావాలని స్పెషలాఫీసర్ పి.సుకన్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. విద్యార్హతలు ఇంగ్లిష్ సబ్జెక్ట్ బోధించేందుకు డిగ్రీ ఇంగ్లిష్, బీఈడీ, తెలుగు సబ్జెక్ట్ బోధించుటకు ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ, ఫిజిక్స్‌లో బోధించుటకు ఎంఎస్సీ ఫిజిక్స్, బీఈడీ కలిగి ఉండాలన్నారు.

సీసీ రోడ్డు వేయిస్తా..

చిల్పూరు: ఘాట్ రోడ్డు పక్కనుంచి అదనంగా చిల్పూరు ఆలయ మెట్ల వరకు సొంత ఖర్చులతో సీసీ రోడ్డు వేయిస్తానని ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. మండలంలోని చిల్పూరుగుట్ట ఆలయ వద్ద శనివారం సీసీ రోడ్డు కోసం చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. ఆలయ ధర్మకర్త వేముల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

రడపాక ఆరోగ్యంకు అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం ఎస్సీ కాలనీకి చెందిన సోషల్ వర్కర్, శ్రమశక్తి అవార్డు గ్రహీత రడపాక ఆరోగ్యం నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనట్లు దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎస్.సుమనాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆరోగ్యం ఘన్‌పూర్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికకావడం సంతోషంగా ఉందని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికసాయం

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్‌కు చెందిన పరకాల సునీత ఇటీవల వడిచర్ల వద్ద బస్సులో నుంచి పడి గాయాలై చికిత్స పొందుతోంది. కాగా, మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శనివారం ఆమెకు రూ.10వేల సాయం అందజేశారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఆయనతో పాటు నాయకులు రాజు, సంతప్, లక్ష్మారెడ్డి, కిరణ్, సంపత్ ఉన్నారు.

రాజ్యాంగానికి వ్యతిరేక నిర్ణయం తీసుకోవద్దు

బచ్చన్నపేట: భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అధికారం ఏ న్యాయస్థానానికి లేదని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మల్యాల బాల్ నర్సయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆదివారం హైదరాబాద్‌లో తలపెట్టిన మాలల సింహ గర్జన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సింహ గర్జనకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

జనగామ రూరల్: కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెరిపోతుల పరశురామ్ కోరారు. ఈ మేరకు శనివారం న్యూఢిల్లీలో జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. కాగా, కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని రాష్ట్రపతికి లేఖ రాస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు పరశురామ్ తెలిపారు.

చెక్కు అందజేత

జనగామ రూరల్: ఆలేరులో లైన్‌మన్ పనిచేసిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, శనివారం డెత్ క్లెయిమ్ రూ.10,38,000 చెక్కును సీసీఎస్ ఎండీ స్వామి బాధిత కుటుంబానికి అందజేశారు.

108 అంబులెన్స్ కేటాయించాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రానికి 108 అంబులెన్స్ కేటాయించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అల్వాల నర్సింగారావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 2న రాష్ట్ర ప్రభుత్వం పలు మండలాల ఆస్పత్రులకు 108 నూతన వాహనాలను అందించనున్న నేపథ్యంలో బచ్చన్నపేటకు ఒక 108 వాహనాన్ని కేటాయించాలని కోరారు. అంబులెన్స్ లేక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నదానం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య రోజున నెల రోజులకోసారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

రఘునాథపల్లి: మండలంలో టీడీపీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని వెల్ది, జాఫర్‌గూడెం, మంగళిబండతండాలో ఆయన పార్టీ నాయకులతో కలిసి టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

దేవరుప్పుల: విద్యార్థులు పాఠశాలస్థాయిలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండుకృష్ణ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఈ విద్యాసంవత్సరంలో ప్రైమరీ, అప్పర్‌ప్రైమరీ విద్యార్థులకు విద్యాబోధనలో నూతన టెక్నాలజీ, లీడ్ కరిక్యులమ్ ఆక్టివిటీ బెస్ట్ విద్య గురించి తల్లిదండ్రులకు వివరించారు.

కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి

రఘునాథపల్లి: భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మగళ్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మర్ల యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యయ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కళాజాతా

చిల్పూరు: కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలపై శనివారం ముగింపు కళాజాతాను కళాకారులు నిర్వహించారు. మండలంలోని కొండాపూర్, రాజవరం, చిన్నపెండ్యాల గ్రామాల్లో నిర్వహించిన కళాజాతాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై కళాకారులు పాటల రూపంలో వివరించారు. సాంబయ్య, బాలయ్య, శ్రీనివాసులు, సంపత్‌కుమార్, చిరంజీవి, విజయ, శంకర్, రవి పాల్గొన్నారు.

పరామర్శ

నర్మెట: ఆగాపేటకు చెందిన చుంచు అశోక్ (33) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. కాగా, తాజామాజీ సర్పంచ్ ముప్పిడి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. సమ్మయ్య, భాస్కర్, గట్టయ్య, వెంకటయ్య, సాంసన్, కిరణ్ ఉన్నారు.